AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

Cir.No.35/2021/SP/TS Date: 17/06/2021

# ★ఓం శ్రీ సాయిరాం నామ లిఖితజప మహాయజ్ఞం★

## (శ్రీవారి శత జయంతి వేడుకల సందర్భముగా రాష్ట్ర వ్యాప్త సామూహిక నిత్య సాధన)

## : గురుపూర్ణిమ 24-07-2021 నుండి అవతార ప్రకటన 20-10-2025 వరకు :

ఆత్మీయ సాయి సోదర సోదరీ మణులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

*భగవాన్ ఉవాచ :*

సంకీర్తనం నాలుగు రకములు : గుణ సంకీర్తన, లీలా సంకీర్తన, భావ సంకీర్తన, నామ సంకీర్తన. ఈ నాలుగింటి యొక్క సమ్మిళిత స్వరూపమే మన సత్యసాయి సేవా సంస్థలలోని భజన. ఈ భజనలో పాల్గొనడం ఎంతో అదృష్టం. ఈ నాలుగింటికంటే విశిష్టమైన మార్గం మరొకటి ఉన్నది. అదియే "నామ లిఖితము". మనసునిండా తలంచుచు, మాటతో స్మరించుచు, చేతితో భగవన్నామమును వ్రాయడం. ఈ సాధన త్రికరణ శుద్ధికి మార్గం. మనసా, వాచా, కర్మణా చేయు ఈ లిఖిత నామ జపం ఒక మహత్తరమైన ఆధ్యాత్మిక సాధనా మార్గము. - శ్రీ వారి దివ్య సందేశము, 03-03-1992 (శివరాత్రి)

ప్రేమ స్వరూపులైన స్వామి వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో, శ్రీవారి శత జయంతి వేడుకల సందర్భంగా నాలుగు సంవత్సరములో, అనగా గురుపూర్ణిమ 2021 న ప్రారంభించి, అవతార ప్రకటన 2025, అనగా 24/7/2021 నుండి 20/10/2025 వరకు లోక కళ్యాణం కోసం యావత్తు తెలంగాణ శ్రీ సత్యసాయి సేవా సంస్థల సభ్యులు, భక్తులు, ఆధ్యాత్మిక చింతనాసక్తులు అందరం సమిష్టిగా కలిసి 360 కోట్ల 'ఓం శ్రీ సాయిరాం' నామ లిఖితజపం వ్రాయుటకు సంకల్పించనైనది.

నిరాకార నిర్గుణ పరబ్రహ్మ, సగుణ సాకార రూపుడై, పుడమిపై శ్రీ సత్యసాయి దివ్య ప్రభువుగా అవతరించి, మానవాళి అంతటినీ అనంతమైన తమ ప్రేమ ప్రవాహంలో ముంచెత్తి, జీవిత లక్ష్య సాఫల్యతకు మార్గం చూపి, గమ్యం సుగమం చేసినందుకు కృతజ్ఞతగా శ్రీవారి శత జయంతి వేడుకలు అంగ రంగ వైభవంగా జరుపుకుంటున్న తరుణంలో మనమందరము కలసి సామూహిక సాధనగా ''లిఖిత నామ జప మహా యజ్ఞం'' కార్యక్రమంలో మనస్ఫూర్తిగా పాల్గొందాం.

మనస్ఫూర్తిగా భగవంతుని తలచుకొని, వారి దివ్య మంగళ స్వరూపాన్ని గుర్తుకు తెచ్చుకొని, 'ఓం శ్రీ సాయిరాం' అను పరమ పవిత్రమైన నామాన్ని భక్తితో, వినయముతో నెమ్మదిగా నోటితో ఉచ్చరిస్తూ, సర్వ నామముల సారమైన 'ఓం శ్రీ సాయిరాం' నామమును చేతితో లిఖిత జప పుస్తకములో వ్రాయవలెను. మనసా వాచా కర్మణా త్రికరణ శుద్ధిగా చేసే ఈ సేవా కార్యక్రమం భగవదనుగ్రహం పొందుటకు సులభమైన చక్కటి రాచబాట.

శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, తెలంగాణ ద్వారా అన్ని జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులకు నామ లిఖిత జపం పుస్తకాలు అందించబడును. జాతి, మత, కుల, లింగ,వర్ణ, వర్గ, వయో భేదములకు తావివ్వకుండా ఇట్టి మహత్తర సేవా కార్యక్రమంలో పాల్గొనుటకు అందరినీ ప్రోత్సహించి స్వామి వారి కృపకు పాత్రులవుదాం.

*గమనిక : ఓం శ్రీ సాయిరాం నామ లిఖిత జప మహా యజ్ఞం విధి విధానములు జతపరచనైనవి:*

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్